## మార్చి 18న ఢిల్లీలో..
# జాతీయ సదస్సు

హిమాయత్‌నగర్, ఫిబ్రవరి 14: కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షకులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 18న న్యూఢిల్లీలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లను ఏప్రిల్ 1 నుంచి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. ఈ కోడ్ లు అమలైతే కార్మిక చట్టాలు అమలు కాకపోవడంతో పాటు కోట్లాదిమంది కార్మికులకు పని భద్రత లేకపోవడం, వేతనాల తగ్గింపు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నేతలు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 14: కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గానగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు దుర్గానగర్, దుర్గానగర్ హిల్స్, టీఎన్‌జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామి దేవాలయం, మైలార్‌దేవ్‌పల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేష్‌నగర్, స్వప్న థియేటర్, లక్ష్మిగూడ ఫీడర్ పరిధిలో లక్ష్మీగూడ, హౌసింగ్ బోర్డు కాలనీ, ఆర్‌జీకే, బాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గణేష్‌నగర్(హౌసింగ్ బోర్డు), గంగోత్రి ఫీడర్ పరిధిలో గంగోత్రి ఇండస్ట్రియల్ ఏరియా, గణేష్‌నగర్, పయోనీర్ స్కూల్, బాబా టెంట్ హౌస్, షమా టెంట్ హౌస్ తదితర ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని సూచించారు.

## వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వాన్స్ పీజీ డిప్లమా ఇన్ హెల్త్ కేర్ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

### మణికొండ మున్సిపాలిటీలో రూ.5.50కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ, ఫిబ్రవరి 14 : ప్రజాసమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీలో రూ.5.50 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. నెక్నాంపూర్, పుప్పాలగూడలలో బస్తీ దవాఖానలను ప్రారంభించారు.అనంతరం 4,8,18 వార్డుల్లో రూ.2.31లక్షలతో అభివృద్ధి పర్చిన కాళోజీపార్కు, కేపీఆర్ పార్కు, అబ్దుల్ కలాం పార్కులను ఆయన ప్రారంభించారు. రూ.95లక్షలతో 18వ వార్డులో నిర్మించిన సీవరేజ్‌లైను, సీసీ రోడ్డును ప్రారంభించడంతో పాటు 11వ వార్డులోని నెమలినగర్‌కాలనీలో బస్తీదవాఖానను ప్రారంభించారు. రూ.1.95లక్షలతో నెమలినగర్‌కాలనీలో సీసీరోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ .. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజా అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడం తనకు తెలుసని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్



మణికొండ మున్సిపాలిటీలో బస్తీ దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుకుమార్‌గౌడ్, డైరెక్టర్లు లక్ష్మిశ్రీ, బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కె.రామకృష్ణారెడ్డి, శైలజ,లావణ్య, కావ్య, వందన, నాయకులు శ్రీరాములు, శ్రావణ్‌కుమార్, గంగాధర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడికి ఆర్వో ప్లాంట్ అందజేత



అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించి ఫర్నీచర్‌కు సంబంధించిన పత్రాలు అందజేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 14: ఐడీబీఐ బ్యాంక్ అత్తాపూర్ శాఖ సౌజన్యంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంట్ మంచినీటి సౌకర్యం నిమిత్తం అందజేశారు. అలాగే 11 కుర్చీలు, రెండు బీరువాలు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, ఐడీబీఐ బ్యాంక్ మేనేజర్ శ్రీలతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ మాట్లాడుతూ ఐడీబీఐ బ్యాంక్ అత్తాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాను న్న రోజుల్లో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనివ్వాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది శారద, వెంకటేష్, పీఆర్‌టీయూ రాజేంద్రనగర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, ఉపాధ్యాయులు జ్యోతి, కమలమ్మ, అనిత, కృష్ణవేణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు అండగా బీఆర్‌ఎస్



మున్సిపల్ కార్మికులకు ఇటీవల శ్రీదేవిని కలిసి విన్నవించిన పత్రాన్ని చూపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

### –బీఆర్‌ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్

మణికొండ: దశాబ్దాల కాలంగా మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ గ్రామాల సఫాయి కార్మికులకు వేతనాలను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలంటూ మణికొండ మున్సిపల్ బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం డిమాండ్ చేశారు. మూడు గ్రామాలు కలిసి మున్సిపాలిటీ అవతరించడంతో దాదాపు 350 మంది సఫాయి కార్మికులున్నారని వారికి వేతనాలు పెంచడంతో అధికారులు తాత్కారం చూపుతున్నారంటూ బీఆర్‌ఎస్ పార్టీ నేత గుట్టమీది నరేందర్ అన్నారు. ఇటీవల రాష్ట్ర మున్సిపల్‌శాఖ డైరెక్టర్ శ్రీదేవిని కలిసి సమస్యలను విన్నవించామన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని ఔట్ సోర్సింగ్ నుంచి పర్మినెంట్ చేస్తూ వేతనాలను రూ.24వేలకు పెంచాలని కోరారు.వేసవికాలం ముంచుకొస్తున్న తరుణంలో అధికారులు ముఖ్యకూడళ్ల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందె లక్ష్మణ్‌రావు, జి.విఠల్, ఏ.శ్రీకాంత్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, బండమీది మల్లేష్, సంఘం శ్రీకాంత్, మహేశ్వరం సుమన్, యాలల కిరణ్, దిలీప్‌కుమార్, భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలి



మహిళలతో కలిసి జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు రావుల కోళ్ల నాగరాజు తదితరులు

బండ్లగూడ,ఫిబ్రవరి 14 : బండ్లగూడలో మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు పేర్కొన్నారు.శుక్రవారం ఆయన కార్పొరేషన్ పరిధిలోని మాధవినగర్, పీజీనగర్ కాలనీల మహిళలతో కలిసి జలమండలి మేనేజర్ శ్రీనివాస్‌కు వినతిప్రతం అందజేశారు. వేసవికాలం ప్రారంభం కాక ముందే మంచినీటి ఎద్దడి తలెత్తడం బాధాకరమన్నారు.నీటి శాతం పెంచి కార్పొరేషన్ ప్రజలకు రోజు విడిచి రోజు నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాముడు యాదవ్, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఫొటోగ్రఫీ డిప్లొమా కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్‌నగర్ ఫిబ్రవరి 14: నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యం తో తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో ఉచిత ఫొటో గ్రఫీ డిప్లొమా కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిగ్మా అకాడమీ చైర్మన్ ఎం.సి.శేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు యువత ఫొటోగ్రఫీ నేర్చుకోవడం పట్ల ఆసక్తి ఉంటే ఈ కోర్సు లో చేరి ఉపాధి పొందవచ్చని, ఆరు నెలల పాటు ఆఫ్‌లైన్, ఆన్ లైన్ తో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఫొటోగ్రఫీ, పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలు, అధునాతన సాంకేతికత, కంపోజిషన్, లైటింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 4వ బ్యాచ్ శిక్షణ తరగతులు మార్చి15 నుంచి ప్రారంభమవుతాయని,ఆసక్తి గల అభ్యర్థులు సెల్ నెం : 8008021075–7095692175లకు ఫోన్ చేసి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

# పంబాల, మన్నె కులాలను గ్రూప్- 3 లోకి మార్చాలి



సోమాజిగూడలో జరిగిన సభలో అభివాదం చేస్తున్న నేతలు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 14 : ఎస్సీ గ్రూప్ –1 లో ఉన్న పంబాల, మన్నె కులాలను గ్రూప్ 3 లోకి మార్చాలని 57 ఎస్సీ ఉపకులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 59 కులాలను మూడు వర్గాలుగా విభజించిందని, అందులో గ్రూప్ 1లో పంబాల, మన్నె కులాలను చేర్చడం సరికాదన్నారు. జనాభా తక్కువగా ఉన్న ఈ రెండు కులాల వారు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో ముందున్నారన్నారు. వారిని గ్రూప్ 1 లో పెట్టడం వల్ల బేడ బుడగ జంగాలు లాంటి చట్ట సభలు చూడని కూలాలు నష్టపోతాయాన్నారు. ఈ సమావేశంలో బేడ (బుడగ) జంగం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్నెం, జాతీయ అధ్యక్షులు కోడిగంటి నర్సింహ, కే. సహదేవుడు, గిరి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజానికి కృషి చేయాలి

హిమాయత్ నగర్ , ఫిబ్రవరి14: కుల రహిత సమసమాజ నిర్మాణం దిశగా ప్రతి పౌరుడు నడవాలని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు జెరుసలేం మత్తయ్య అన్నారు. శుక్రవారం హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పై విధంగా మాట్లాడారు.

## 17న సప్త కళాకారులకు సత్కారం

ముషీరాబాద్, ఫిబ్రవరి 14: జాతీయ సంగీత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17 న సప్త కళాకారులను సత్కరించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఎల్.వి.చెన్నరావు తెలిపారు. శుక్రవారం కార్యక్రమానికి సంబందిత కరపత్రాన్ని ప్రభుత్వ మాజీ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి కలిసి ఆవిష్కరించారు.



### సీఎమ్‌ఎస్ కాలేజీలో..వీడ్కోలు పార్టీ

సీఎమ్‌ఎస్ జూనియర్ కాలేజీలో ఘనంగా వీడ్కోల్ పార్టీని నిర్వహించారు. బాచుపల్లిలో ఉన్న క్యాంపస్ బాలురు, కేపీహెచ్‌బీ క్యాంపస్ విద్యార్థినీలు,జేఎన్‌టీయూ బ్రాంచ్ విద్యార్థులతో కలిసి సప్తపది గార్డెన్‌లో శుక్రవారం వీడ్కోలు పార్టీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎమ్‌ఎస్ చైర్మన్ కొంక చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మూడు బ్రాంచీల ప్రిన్సిపాళ్లు,సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా కళాశాల టాప్ ర్యాంకర్స్‌కు మెమోంట్ అందజేసి సత్కరించారు.

## మైక్రో కేర్ దవాఖానలో
# ఉచిత వినికిడి పరీక్షలు



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

సిటీ బ్యూరో, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): మౌర్య ఫౌండేషన్, జూబ్లీహిల్స్, కేపీహెచ్‌బీలోని మైక్రో కేర్ ఈఎన్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో వినికిడి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఈఎన్‌టీ సర్జన్, ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శ్రీ ప్రకాశ్ తెలిపారు. మార్చి 2న డెసిబుల్ డాష్ 2025– రన్ ఫర్ హియరింగ్ పేరిట 2కే, 5కే, 10కే రన్ నిర్వహించి మార్చి 3 నుంచి 10 వరకు వారం రోజుల పాటు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రన్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంజాగుట్టలోని కొలంబస్ కాఫీ– ద కోజీ ఈటరీలో ఆవిష్కరించినట్లు తెలిపారు. వినికిడి లోపాలతో బాధపడుతున్నవారు మౌర్య ఫౌండేషన్ వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం 9122 233354, 9122233374 నెంబర్లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అశ్విని అమరేశ్వర్, రంగారెడ్డి జిల్లా లోక్ అదాలత్ జడ్జి అమిత రాణి, కీర్తి కొలంబస్ కాఫీ అధినేత డాక్టర్ సోనాలి చతుర్వేది, ఇంటెలిజెన్స్ ఐజీ శిరీష, తెలంగాణ ఆడియాలజిస్ట్ అండ్ స్పీచ్ లాంగ్వేజ్ పథాలజిస్ట్స్ అసోసియేషన్ అడ్వైజర్ డాక్టర్ ప్రేమ్‌నాథ్ బల్లా, టీఏఎస్ఎల్‌పీఏ ట్రెజరర్ డాక్టర్ ఆరీఫ్ షేక్ పాల్గొన్నారు.

# మారుతున్న ఆహారపు అలవాట్లు

### తెలంగాణ ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 14: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళాశాలలో, ఎంటర్ ప్రీమియర్ షిప్ ఆధ్వర్యంలో ఆహారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి హాజరై మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని పేర్కొన్నారు. సమాజపు ఆహారపు అలవాట్లకు అనుగుణంగా విద్యార్థులు ఫుడ్ కార్నివాల్ నిర్వహించడం విశేషమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీసీ మాజీ అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ చారి, కళాశాల డైరెక్టర్ వై.విష్ణుప్రియ, ఫుడ్ కార్నివాల్ ఫాకల్టీ కోఆర్డినేటర్స్‌గా వ్యవహరించారు.



### ఎల్వోసీ అందజేత

పేద, మధ్య తరగతి ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యం చేయించుకునేందుకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఉపయోగపడుతుందనారు.సీఎం ఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని రహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేటర్ కార్యాలయంలో రహ్మత్ నగర్‌కు చెందిన వీరవాణికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.75 వేల ఎల్వోసీని అందజేశారు. – జూబ్లీహిల్స్

## వాచీలు, బంగారు గొలుసు చోరీ

బంజారాహిల్స్: బ్యాచిలర్స్ ఉంటున్న గదిలోకి ప్రవేశించి మూడు వాచీలు, బంగారు గొలుసు చోరీ చేసిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. వెంకటగిరి వాటర్ ట్యాం క్ సమీపంలోని గదిలో నివాసం ఉంటున్న మేకా పవన్, సాయి, ఈశ్వర్, సంతోష్ మాదాపూర్‌లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో సేల్స్ మెన్‌లా పని చేస్తుంటా రు.ఈ నెల 11న నలుగురూ ఇంటికి తాళం వేసి డ్యూటీకి వెళ్లి రాత్రి తిరిగి వచ్చారు. వారి బ్యాగు ల్లో ఉండాల్సిన 3 ఫాస్ట్‌ట్రాక్ వాచీలు, 4గ్రాముల బంగా రు గొలుసు మాయమైనట్లు గుర్తించారు. మెయిన్ డోర్ కొంచెం రిపేరులో ఉండడంతో గట్టిగా తోస్తే తెరుచుకుంటుందని, గుర్తుతెలియని వ్యక్తి తమ గదిలోకి ప్రవేశించి చోరీ చేసి ఉంటాడని మేకా పవన్ శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయ గా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## మృతదేహం లభ్యం

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 14: కల్లు కాంపౌండ్ సమీపంలో రోడ్డు పక్కన ఓ మృతదేహన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. బోరబండ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలు.. పర్వతనగర్‌కు చెందిన సంతోష్ కుమార్(37) రోజువారీ కూలీ పనికి వెళ్తుంటాడు. గురువారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన సంతోష్ మధ్యాహ్నం బోరబండ సైట్–3లోని కల్లు కాంపౌండ్ సమీపంలో శవమై కనిపించాడు. అందిన సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహన్ని గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# సమాజంలో కళాకారుల పాత్ర కీలకం

### తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ



హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్ జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పల్లె నరసింహ

హిమాయత్ నగర్, ఫిబ్రవరి 14: సమాజాన్ని మరింత చైతన్యం పరిచేందుకు కళాకారుల పాత్ర కీలకమని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ అన్నారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో ఉన్న మండలి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం కే.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పల్లె నర్సింహ మాట్లాడుతూ మార్చి 1,2,3 తేదీల్లో మంచిర్యాలలో కళాకారులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్రను ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు.కళాకారుల సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం సమగ్ర విధానం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతరించి పోతున్న జానపద , పౌరాణిక, యక్షగానం , సింధు భాగవతం, బుర్రకథ, జముకుల కథలు, సంప్రదాయ కళలకు ప్రభుత్వం జీవం పోయాలన్నారు.సాంస్కృతిక ప్రదర్శనల తో వివిధ జిల్లాల్లో సాంస్కృతిక రంగ సమస్యల సాధన కోసం కళాకారులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నేతలు కె . లక్ష్మినారాయణ, కె.ఉప్పలయ్య వి. కొండలరావు, రేగుంట చంద్రశేఖర్, ఆరేల్లి రవి, పి. నళిని తదితరులు పాల్గొన్నారు.





### కొనసాగుతున్న సమతామూర్తి బ్రహ్మోత్సవాలు

సమతామూర్తి బ్రహ్మోత్సవాలు శంషాబాద్ మండలంలోని ముచ్చింతల్ గ్రామంలో వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఐదోరోజు గద్యత్రయ పారాయణం శ్రీరామానుజులు మనకు తొమ్మిది సూక్తులను గాద్యత్రయ అనే త్రిగుణ గద్యాన్ని అనుగ్రహించాలని చినజీయర్‌స్వామి పిలుపునిచ్చారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రామానుజులు విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వివరించారు. కుల వ్యవస్థను వ్యతిరేకించారన్నారు. అందరికి ఈక్వాలిటీ తీసుకురావాలని రామానుజులు గురువుల్లో అబ్రహ్మణులు కూడా ఉన్నారని చెప్పారు. రామానుజుల వారు 120 ఏండ్ల జీవితంలో ఎన్నో ప్రాంతాలు తిరిగి దళితులకు ఆలయ ప్రవేశం చేయించారని గుర్తు చేశారు. ఇతర మతస్తులను కూడా దగ్గరికి తీసిన మహానుభావుడు రామానుజులవారని వివరించారు. దళితులను భుజాలపైకి ఎక్కించుకుని ఆలయంలోకి తీసుకెళారని దానినే మునివాహన సేవ అంటారని వివరించారు.
– శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 14

## వీధి వ్యాపారులకు..
# గుర్తింపు కార్డులుండాలి

జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 14: స్ట్రీట్ వెండర్ గుర్తింపు కార్డు వున్న వీధి వ్యాపారులకే రంజాన్, మహ శివరాత్రి పర్వదినాల విక్రయాలకు అనుమతి ఉంటుందని జీహెచ్‌ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా పేర్కొన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడలోని జీ హెచ్‌ఎంసీ కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని డివిజన్‌లలో వీధి వ్యాపారుల సర్వే చేపట్టి కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు, జీహెచ్ఎంసీ ఈఈ రాజ్ కుమార్, ఏఎంఒహెచ్ డాక్టర్ సాల్మన్, యూసీడీ, డీపీఓ వెంకట కిషన్ రావు, ఎస్ ఎస్ విజయ్ కుమార్, టౌన్ ప్లానింగ్ తోపాటు సంబంధిత విభాగాల అధికారులు, స్ట్రీట్ వెండింగ్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీ ఫార్మసీ పరీక్ష ఫీజు
# స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలోని బీఫార్మసీ పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఐ) 3, 5, 7 సెమిస్టర్ల మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 20వ తేదీ వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు.

## పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23, 2023–24 బ్యాచ్ లకు చెందిన బ్యాక్లాగ్ అభ్యర్థులు తమ పరీక్ష ఫీజును వచ్చే నెల 12వ తేదీ లోగా సంబంధిత డీన్ కార్యాలయంలో చెల్లించాలని సూచించారు. ఈ పరీక్షలను మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

## పోలీసుల కస్టడిలో తాతను చంపిన నిందితుడు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 14 : తాతను అతి కిరాతకంగా పొడిచి చంపిన నిందితుడిని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం..సోమాజిగూడలోని బీఎస్ మక్తాకు చెందిన పారిశ్రామిక వేత్త వి. చంద్రశేఖర జనార్దన్ రావును సొంత మనుమడు కిలారు కీర్తి తేజ ఈ నెల 6న అర్ధరాత్రి కత్తితో పొడిచి హత్య చేయడంతో పాటు అడ్డు వచ్చిన తల్లిని సైతం పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు కోర్టు అనుమతితో ఐదు రోజుల కస్టడికి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసినట్లు తెలిసింది.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్: టీఎస్ ఎస్ పీడీసీఎల్ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ టూరిస్ట్ హోటల్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం (నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు అజామాబాద్ డివిజన్ ఏడీఈ నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

**PROCLAMATION OF SALE**
**AUCTION NOTICE**
**IN THE COURT OF THE IIIrd ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS: AT HYDERABAD**
**EP NO. 307 OF 2024**
**IN**
**O.S.NO. 420 of 2013**
**BETWEEN:**
1. M/s V.K.A. CONSTRUCTIONS, Registered Partnership Firm having its Office at Door No. 11-13-1056/2, Road No. 9, Vasavi Colony, RK Puram, Hyderabad-500 102, Represented by its Managing Partner K.R. Kaushal Karan, S/o. Late Sri K.R. Babulal, Aged about 58 years, Occ: Business, R/o. H.No. 11-13-1056/2, Road No. 9, Vasavi Colony, RK Puram, Hyderabad-500 102. ...DHR/Plaintiff

AND

1. Greater Hyderabad Municipal Corporation, Rep. by the Superintending Engineer II, GHMC, Central Zone, at 6th Floor, Head Office, CC Complex, Tankbund, Hyderabad.
2. The Executive Engineer, GHMC, Division X, Central Zone, Khairatabad, Hyderabad-500 004. ...Judgment-Debtors

The General Public are hereby informed that the DHR/Plaintiff has filed the above E.P.No. 307of 2024 for recovery of amount of Rs. 1,23,49,784.00 (Rupees One Crore Twenty Three Lakhs Forty Nine Thousand Seven Hundred Eighty Four Only).

As per orders of the Hon'ble Court in the above E.P. passed orders for auction of the immovable schedule property. As per the order of the Hon'ble Court the Auction of the schedule property will be conducted in the City Civil Court Dewandevdi at Hyderabad premises Auction will held on 04-03-2025 at 10.30. AM and basis value of the schedule property is Rs. 1,23,49,784/-.

All the persons interested can participate in the Public Auction on 04-03-2025 conducted in the City Civil Court Dewandevdi at Hyderabad premises. Kindly meet the central Nazarath or DHR/plaintiff Counsel to know about the sale conditions.

**E.P.SCHEDULE PROPERTY:** All i.e., part and premises situated at GHMC, Central Zone, Khairtabad, Hyderabad.

**Sd/- (A.BHARATHA LAKSHMI), Advocate**
# 16-11-405/14 & 17, SBI Officer's Colony, Moosarambagh, Dilsuknagar, Hyderabad-500 036,
**Cell: 9246197181, 7981327823.**